ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 20 | మే | 2025 | పేజీలు: 4

## క్షతగాత్రులను పరామర్శించిన
# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ధైర్యంగా ఉండండి మీతో నేను న్నా
ఆహారాన్ని పరిశీలించి నాణ్య త
గురించి అడిగి తెలుసుకుని
వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం
అందించాలని సూచన



2

## వడదెబ్బతో మృతి చెందిన వారి
# కుటుంబాలకు రూ.4 లక్షలు
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడానికి మరో అడుగు ముందుకు వేసింది. కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగించే వారు, ము ఖ్యంగా వ్యవసాయం చేసు కుంటున్న రైతులు వ్యవసా య కూలీలు, కౌలు రైతులు, అధికంగా ఈ వడదెబ్బతో మృ త్యువాత పడుతున్నారు. ఈ వడ దెబ్బ వల్ల అనేక కుటుం బాలు వీధిపాలవుతున్నాయి. రెక్కాడితే కాని డొక్కాడని పరి స్థితి లో ఉన్న ప్రజలు ఈ వడ దెబ్బతో మృత్యువాత పడుతు న్నారు. ఈ ఏడాది అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతు న్నాయి. దీంతో వడదెబ్బ మృ తుల సంఖ్య కూడా ఏడాది అధికంగానే జరిగింది. ముఖ్యం గా ఇందులో పేద కుటుంబా లకు చెందిన వారే అధికంగా మృత్యు వాత పడ్డారు. అధి కంగా కూలీలు, రైతులు మృతి చెందారు. దీనిని దృష్టిలో పెట్టు కొని ప్రభుత్వం వారి కుటుంబా లను ఆదుకోవాలని సంకల్పిం చింది. వడదెబ్బ వల్ల మరణిం చిన వారి కుటుంబాలను ఆదు కోవడానికి ప్రభుత్వం రూ 4 ల క్షలు హార్థిక సహాయం ప్రకటిం చింది.వడదెబ్బ కారణంగా మరణిం చినవారి కుటుంబా లకు ప్రభుత్వ సహాయం రూ.4 లక్షలుఅందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రకటించా రు. వడదెబ్బ వల్ల మృతి చెంది నట్లు నిర్ధారణ అయితేనే ఈ ఆర్థిక సహాయం అందించను న్నట్లు పేర్కొన్నారు. ఈ వడదె బ్బ వల్ల మృతి చెందినట్లు ని ర్ధారించడానికి సంబంధించిన పలు సూచనలను ఆయన వి డుదల చేశారు.

**అర్హత నిబంధనలు:**

వడదెబ్బ కారణంగా మరణం జరిగిందని అధికారికంగా నిర్ధా రణ కావాలి. దీనికి డాక్టర్, త హసిల్దార్, పోలీస్ అధికారిల లిఖిత నివేదిక అవసరం. జిల్లా కలెక్టర్‌కు పలు డాక్యు మెంట్లు ఇవ్వాల్సి ఉంటుంది - నివేదిక, మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు కాపీ, మౌసమ్ విభాగం ఉష్ణో గ్రత వివరాలు (ఐఎండి డేటా), కుటుంబ వివరాలు, మరణ ధృవీకరణ పత్రం, రైతు బీమా ఉన్నవారు ఒకే సమయంలో రై తు బీమా లేదా వడదెబ్బ సహా యం ఎప ది ఎక్కువ ఉంటే అ ది మాత్రమే తీసుకోవాలి.



## గిరిజనుల సమస్యల సత్వర
# పరిష్కారానికి చర్యలు
### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా
### ప్రజావాణికి 118 దరఖాస్తులు

**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధికా రులను ఆదేశించారు. సోమవా రం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాల య ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్య ల అర్జీలను స్వీకరించారు. ఉ ట్నూర్ మండలం మార్కగూడ గ్రామానికి చెందిన మధు తమ గ్రామానికి సోలార్ విద్యుత్ సౌ కర్యం కొరకు, తలమడుగు మండలం ఝరి గ్రామానికి చెం దిన గేడం శంకర్ ..మిగతా 3లో

## ప్రజావాణి దరఖాస్తులను
# నిర్లక్ష్యం చేయవద్దు



సత్వరమే పరిష్కరించాలి..
జిల్లా కలెక్టర్ రాజర్షి షా
ప్రజావాణిలో 104 దరఖాస్తులు

3



## అక్రమ జొన్నల లారీ
# పట్టుకున్న పోలీసులు
### 31 టన్నుల జొన్నలు, లారీ సీజ్
### కేసునమోదు, అదుపులో ఇద్దరు నిందితులు

2



# వివాహ వేడుకకు హాజరైన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 19(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన కాంట్రాకర్ చౌహన్ శేషరావ్ కుమార్తె వివాహ వేడుకలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిండు నూరేళ్లు సుఖ శాంతులు కలగాలని నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట రిటైర్డ్ ఈఈ భీంరావ్, ధర్మేందర్ ఆడే, రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలి, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, మాజీ జడ్పీటీసీ హేమలత బ్రీజులాల్, రాథోడ్ దత్తారాం, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, మాడావి మాన్కు, చైర్మన్ దిగంబర్ ఆడే, కాంతారావు, బాలాజీ కాంబ్లె, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్ లోఖండే, బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి, బాలాజీ జాదవ్, భీక్కు, రాథోడ్ దేవిక బాయి, చౌహన్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ సుభాష్ రాథోడ్, సుల్తాన్ ఖాన ఫెరోజ్ ఖాన్,బి ఆర్ యస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఖాసీం, శాదుల్లా సేట్, మహమ్మద్ ఖురేషి, చౌహన్ గోవింద్, సత్తార్, షేక్ అహ్మద్, షేక్ హుస్సేన్,అనిల్ నాయక్, చౌహన్ యశ్వంత్ రావ్, హరిచంద్ టీచర్, షేక్ బషీర్, ప్రకాష్ చౌహన్, ధర్మ రక్షిత్, రాథోడ్ అమరేందర్, వసంత్ రావ్, గుంజ చిన్నయ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# వీడీసీ నిర్వాహకులపై కేసు నమోదు

**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ మండ లంలోని అంకోలి గ్రామ అభి వృద్ధి కమిటీ (విడిసి) సభ్యుల పై కేసు నమోదు చేసినట్లు పో లీసులు వెల్లడించారు. ఆదిలా బాద్ రూరల్ మండలం అంకొ లి గ్రామంలో నిబంధనలకు వి రుద్ధంగా బెల్ట్ షాప్, తెల్లకల్లు దుకాణం నిర్వహించేందుకు వి.డి.సి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలు నిర్వహించిన వారిలో వీడిసి కమిటీ సభ్యులు కనక రమణయ్య ,ఎర్రంప్రభాకర్, ఎర్రంఅశోక్, ఇటికల భూమ న్న, ఇంకా మరికొంత మంది వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి నిబంధనలకు విరుద్ధం గా వేలం పాట నిర్వహించి క ల్లుదుకాణంకు మూడు లక్షలు, బెల్ట్ షాప్ నడుపుకోవడానికి 3 లక్షల 90 వేలు వేలంపాట పెట్టి నారు. ఆ వేలంపాటలో అదే గ్రా మానికి చెందిన గోపు రామ న్న పాడుకోని వాటివి దక్కించు కున్నారు. ఈ సంఘటన పై విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పై ఆదిలాబాద్ రూ రల్ పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు చేశారు. ఎవరైనా సరే నిబంధన విరుద్ధంగా చట్ట వ్య తిరేక కార్యకలాపాలకు పాల్ప డినా లేదా ప్రోత్సహించినా వా రిపైన కేసులు పెట్టి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని పోలీసులు హెచ్చరించారు.

# అహల్య భాయ్ హెూల్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 19( ప్రజా జ్యోతి)** అహల్య భాయ్ హెూల్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతిష్ రాథోడ్ అన్నారు దేవి అహీల్య భాయ్ హెూల్కర్ జయంతి వేడుకను నిర్మల్ పట్టణంలోని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొగలుల కాలంలో ధ్వంసమైన హిందూ దేవాలయాలని పరిరక్షించడంలో రాణి అహల్య భాయ్ హెూల్కర్ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు.ఆమె తమ కాలంలో హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి,హిందువులను సంఘటిత పరిచారన్నారు.ఆమె జీవిత చరిత్ర మనకు అత్యంత ప్రాముఖ్యమైనదిగా అభివర్ణించారు. అందుకే బీజేపీ పార్టీ హెూల్కర్ గారి 300వ జయంతి వేడుకలను దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్,కార్యక్రమ జిల్లా కన్వీనర్ అలివేలు మంగ రాష్ట్ర నాయకురాలు ఆడే లలిత మహిళా మార్చే జిల్లా అధ్యక్షులు వైద్య రజిని ముధోల్ కన్వీనర్ సీరం సుష్మా రెడ్డి ఖానాపూర్ కన్వీనర్ సత్యవతి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి,తదితరులు పాల్గొన్నారు. మహెూన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అన్నారు

# అక్రమ జొన్నల లారీ పట్టుకున్న పోలీసులు

## 31 టన్నుల జొన్నలు, లారీ సీజ్.. కేసునమోదు, అదుపులో ఇద్దరు నిందితులు



**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** అక్రమంగా నిల్వ చేసిన మరో జొన్నల లారీని పోలీసులు ప ట్టుకున్నారు. ఇచ్చోడ మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఇటీవల వ్యాపారులు అక్రమంగా నిల్వచేసిన జొన్నలను గత నెల రోజుల క్రితం ఇచ్చోడ పోలీసులు పట్టుకోగా తాజాగా మరో లారీని స్వాధీన పరుచు కున్నారు. సిరికొండ మండలం లోని రాంపూర్ గ్రామంలో ఆది వారం రాత్రి పోలీసులు అక్రమ జొన్నల లారీని స్వాధీనం చేసు కున్నారు. ఈ వ్యాపారానికి కారకులైన ఇద్దరు వ్యాపారు లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ జరుపు తు న్నారు. వివరాలు ఇలా ఉన్నా యి.ఆదిలాబాద్ జిల్లా సిరికొం డ మండలం రాంపూర్ గ్రామం లో ఆదివారం రాత్రి అక్రమ జొ న్నల లారీని పోలీసులు పట్టు కున్నారు. ముందస్తు సమాచా రం మేరకు జొన్నల లోడుతో ఇతర ప్రాంతాల నుంచి వస్తు న్న లారీని పోలీసులు పట్టుకు న్నారు. దాదాపు 31 టన్నుల జొన్నలు గుంటూరు జిల్లా కావ లి గ్రామం నుంచి ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాంపూర్ గ్రామానికి తీసుకువ స్తుండగా పోలీసులు చాకచ క్యంగా వ్యవహరించి పట్టుకు న్నారు. ఈ ప్రాంతంలోని మా ర్కెట్ కు తీసుకు వచ్చివిక్ర యించేందుకు వ్యాపారస్తులు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ప్రభుత్వం అధి క ధరకు జొన్నలు కొనుగోలు చేయడం వల్ల విక్రయిం చేందు కు ఈ జొన్నలు తీసుకుని వ చ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ అక్రమ జొన్నలు ఉన్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి వాటిని స్వాధీనం చే సుకుని కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ జొన్నలు ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన ఈ ప్రాంతం కు చెందిన ఇద్దరు వ్య క్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు పో లీసులు తెలిపారు.

# క్షతగాత్రులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## ధైర్యంగా ఉండండి మీతో నేను న్నా

## ఆహారాన్ని పరిశీలించి నాణ్య త గురించి అడిగి తెలుసుకుని

## వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచన

**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని నెరడిగొండ (జి) గ్రామానికి చెందిన ప్రజలు వివా హనికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇటీవల బులెరో వాహనం అ దుపుతప్పి బోల్తాపడి దాదాపు 30 మంది గిరిజనులకు గాయా లు అయిన విషయం తెలుసు కున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా ధవ్ సోమవారం క్షతగాత్రుల ను పరామర్శించారు. ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ లో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను సోమవారం పరా మర్శించారు. ఈ సందర్భంగా క్షత గాత్రులతో మాట్లాడుతూ ఆరోగ్య క్షేమాలను అడిగి తె లు సుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అం దించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికి త్స పొందుతున్న ఆయా గ్రా మాలకు చెందిన ఇతర రోగుల ను సైతం ఎమ్మెల్యే అనిల్ జా ధవ్ ఈ సందర్భంగా పలకరిం చారు. ఎలాంటి సమస్య వచ్చి నా తాను అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని వారికి భ రోసా కల్పించారు.



# ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దు

**ఆదిలాబాద్ బ్యూరో మే 19 (ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం జిల్లా కలెక్ట రే ట్ లో నిర్వహించే ప్రజావాణి లో ప్రజలు సమర్పించే దరఖా స్తులను అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కా ర్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 104 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో వివి ధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ సందర్భంగా 104 అర్జీలు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులతో మాట్లాడుతూ పెండిం గ్ లో ఉన్న సీఎం ప్రజావాణి, ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగంలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాల ని ఆన్నారు. ఆర్జిదారుని దర ఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్జీకి సంబంధించిన సమస్య వివరాలను క్లుప్తంగా అర్థమ య్యేలా వారికి వివరించాలని ఆన్నారు.ఈ గ్రీవెన్స్ లో అదన పు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీ ఓ వినోద్ కుమార్, జిల్లా అధి కారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

మొదటి పేజీ తరువాయి...

తనకు బోర్ వెల్ మంజూరు కల్పించాలని, ఆదిలాబాద్ మండలం ఖండల గ్రామానికి చెందిన శ్రీదేవి తన కు ఏదైనా ఉద్యోగం ఇప్పించా లని కోరారు. పింఛన్, ఇందిర మ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వ యం ఉపాధి పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శా ఖలకు సంబంధించిన సమస్య లు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంట నే చర్యలు తీసుకోవాలని పివో సంబంధిత శాఖల అధికారుల ను ఆదేశించారు. ఈ ప్రజావా ణిలో 118 దరఖాస్తులు వచ్చా యని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎపిఓ (పీవీటిజీ) మె స్రం మనోహర్, ఏఓ దామోదర స్వామి, మనోహర్, ఈ ఈ తా నాజీ, మేనేజర్ శ్యామల, డిపి ఓ ప్రవీణ్, జేడీఎం నాగ భూష ణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సత్తనపల్లి పిఎసిఎస్ ఉద్యోగి అవినీతి అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఖానాపూర్ మే 19( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని పిఏసిఎస్ సొసైటీ ఉద్యోగి తూప్రాన్ శ్రీనివాస్ పై ఆ సొసైటీ పాలక సభ్యులు సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రజా ఫిర్యాదుల్లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు సమగ్రంగా ఫిర్యాదు పత్రంలో కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు జరగాయంటూ ఆరోపించారు గత అనేక సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడంలేదని కలెక్టర్ ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు గతంలో విధుల నుంచి తొలగించిన వ్యక్తిని తిరిగి సత్తెనపల్లి సొసైటీలో నియమించారని వివరించారు పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి సొసైటీ ఉద్యోగి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని సొసైటీ పాలక సభ్యులు బత్తుల నారాయణ పాదం శంకర్ దొమ్మటి గణేష్ బలాష్టు రాజన్న లు కోరారు

# జిల్లాలో ఉల్లాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## విద్యాభివృద్ధికి ఉల్లాస్ దోహద పడుతుంది

## జిల్లా కలెక్టర్ రాజర్షి



**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ఉల్లాస్ పథకం విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, దీనిని ప కడ్బందీగా అమలు చేయాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి ఆదే శిం చారు.సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరం నుండి ఎ జెండా పాయింట్స్ అయినా ఓ పెన్ స్కూల్, ఉల్లాస్, ఏకరీతి స్టిచింగ్, వలస పిల్లలు, వర్కిం గ్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్, ఎస్సెస్సి నుండి ఇంటర్ అడ్మిష న్, ఆరోగ్య పాఠశాల, నార్నూర్ ఇంగ్లీష్ ఫౌండేషన్ నేర్చుకోవ డం, ఎస్ ఎస్ సి ఫెయిల్ రెమె డియల్ తరగతుల పర్యవేక్షణ అంశాల పై సంబంధిత అధికా రులతో సమీక్ష నిర్వహించా రు.ఈ సందర్భంగా ఒపెన్ స్కూల్, ఉల్లాస్ కార్యక్రమం పై చర్చించి సర్వే నిర్వహించి చ దువు మానివేసిన వారిని గు ర్తించాలని, ఒపెన్ స్కూల్ 8, 9 తరగతులు మానివేసిన వారు పై తరగతిలోకి వెళ్లేందుకు వారి ని గుర్తించేందుకు , ఉల్లాస్ కా ర్యక్రమం లో భాగంగా ద్వారా ఇంటింటికీ వెళ్ళు సర్వే చేసి వ యస్సు నిమిత్తం లేకుండా ల ర్నర్స్ ను గుర్తించి జిల్లాలో ఎం త మంది ఉన్నారో వారి వివరా లు సేకరించి ఉల్లాస్ యాప్ లో వాలంటీర్లు నమోదు చేయాల నీ, ప్రతీ రోజూ 25 ఇళ్లు సర్వే చేయాలని, మే చివరి వారం వ రకు సర్వే పూర్తి చేసి లర్నర్స్ గుర్తించి రిపోర్ట్ సమర్పించాల ని స్పష్టం చేశారు. సంభందిత సెర్ప్, మెప్మా, డి డబ్లు ఓ, డి పార్ట్మెంట్ లకి మంగళవారం ఈ నెల 20 వ తేదీన శిక్షణ కార్యక్రమాన్ని అడాల్ట్ ఎజుకే షన్ ద్వార నిర్వహించడం జ రుగుతుందని అన్నారు. ఎక రూప దుస్తుల స్టిచింగ్ స్కూల్స్ ఓపెన్ కాకముందే పూర్తికవాల ని, మొత్తం స్కూల్స్ 1145 లో విద్యార్థుల మెజర్మెంట్ తీసు కోవడం జరిగిందనీ, ఇప్పటి వరకు 50 శాతం క్లాత్ వచ్చిం దని తెలిపారు .ఏకరూప దుస్తు ల స్టిచ్చింగ్ లో కొలతల విష యం లో జాగ్రత్తలు పాటించా లని విద్యార్థుల సైజ్ ప్రకారం స్టిచింగ్ చేయాలని ఆన్నారు. అలాగే బడి మానివేసి హెూట ల్స్, రెస్టారెంట్లలో, డాబాల్లో పనిచేస్తున్న పిల్లలను గుర్తిం చాలని, జిల్లాలో గల ఆన్ని హెూ టల్స్, తదితర చోట్ల పనిచేస్తు న్న పిల్లలను గుర్తించి వారి వివ రాలను సేకరించాలని లేబర్ అధికారిని ఆదేశించారు. గుర్తించిన పిల్లలను బడి లో చేర్పిం చాలని ఆన్నారు.పదవతరగతి లో ఫెయిల్ అయినా విద్యార్థు ల పై ప్రత్యేక దృష్టి సారించి, ఆన్ లైన్ తరగతులు, అభ్యాస దీపికలు , తదితర కాంప్లెక్స్ ప్ర ధానోపాధ్యాయులు ప్రత్యేక చ ర్యలు చేపట్టాలని ఆన్నారు. ఆరోగ్య పాఠశాల, నార్నూర్ ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్, ఎస్సెస్సి, ఇంటర్ అడ్మిషన్ పై సమీక్షించారు.ఈ సమావేశం లో విద్యా, వైద్యం, డీఈఓ, డి ఐ ఈఓ, డి డబ్లు ఓ, మున్సి పల్ కమిషనర్, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

---

## హెచ్ఆర్ఎంఎస్‌ను ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది

# పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్) డా అనిల్ కుమార్ ఐపిఎస్**

**జిల్లా పోలీసు కార్యాలయం లో రికార్డులను ఎప్పటి కప్పు డు నవీకరిస్తూ ఉండాలి**

**జిల్లాలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసు కోకుండా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి**

**జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చే సి దిశ నిర్దేశం చేసిన డిజిపి (ప ర్సనల్)**

**జిల్లా పోలీసు ముఖ్య కార్యాల యం పరిశీలన**

**జిల్లాలో ఉన్న శాంతిభద్రతల సమస్యలను, జిల్లాలోప్రస్తుతం ఉన్న కేసుల వివరాలు, నూత నంగా అమలు చేస్తున్న విధా నాలు, జిల్లా క్రైమ్ పై పూర్తి స మాచారాన్ని తెలియజేసిన జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్**





**ఆదిలాబాద్ బ్యూరో మే 19, (ప్రజా జ్యోతి)** హెచ్ ఆర్ ఎం ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పర్సనల్ డాక్టర్ అనిల్ కుమార్ ఐపిఎస్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రికార్డులను ఎప్పటికప్పుడు అవీకరిస్తూ ఉండాలని జిల్లాలో ఎలాంటి అవార్డు తినే సంఘటన చోటుచేసుకోకుండా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అన్నారు. జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి డిజి పి దిశానిర్దేశం చేశారు. సోమ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రా నికి విచ్చేసిన డిజిపి(పర్సనల్) డాక్టర్ అనిల్ కుమార్ ఐపిఎస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయాని కి చేరుకున్నారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్, పోలీసు సిబ్బంది గౌరవ వందనాలు సమర్పించి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వా నించారు. మొదటగా పోలీసు ముఖ్య కార్యాలయాన్ని పరిశీ లించి, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులతో సమీక్ష సమావే శాన్ని నిర్వహించి దేశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిజిపి (పర్సనల్) డాక్టర్ అనిల్ కు మార్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లా పోలీసు ముఖ్య కార్యాల యంలో ఎలాంటి పెండెన్సీ లే కుండా కార్యాలయ ఫైల్స్ ను ఎప్పటికప్పుడు నవీ కరిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా లో సోషల్ మీడియా లో జరిగే వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎ లాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా పటి ష్టమైన చర్యలు చేపట్టాలన్నా రు. హెచ్ఆర్ఎంఎస్ అప్లికేషన్ ప్రతి ఒక్క సిబ్బంది పూర్తిస్థా యిలో వినియోగించే విధంగా ప్రత్యేకంగా కృషి చేయాలన్నా రు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల ను, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టే విధంగా ఖచ్చితమైన ప్రణాళి కను అవలంబించాలని సూ చించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో జరుగుతున్న,ప్రస్తుతం ఉన్న శాంతిభద్రతల సమస్య లను, జిల్లాలో నూతనంగా అ మలు చేస్తున్న విధానాలు అన గా ఆదివాసులకు, ప్రజలకు సమర్ క్యాంపులు, చిన్నపిల్ల లకు ప్రత్యేకంగా చిల్డ్రన్ పా ర్కులు, సైబర్ క్రైమ్ ను అడ్డుకోవడానికి ప్రతి గ్రామంలో సిఐ స్థాయి అధికారితో వారానికి నాలుగు రోజులపాటు వివిధ గ్రామాలలో అవగాహన చేస్తూ ప్రజలన చైతన్య పరిచడం జ రుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యేకంగా హైవేలపై రాంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం, సూ చిక బోర్డులను పెంచడం, ప్ర మాద స్థలాలలో జిగ్జాగ్ పద్ధతి ని ఉపయోగించడం లాంటివి జరుగుతున్నాయని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసు వ్యవస్థ ద్వారా సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని గ్రామస్థాయిలో ఎలాంటి సంఘ టన జరిగినా జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలిసే విధంగా పటిష్టమైన చర్యలను చేపట్టిన ట్లు తెలిపారు. దొంగలను, నేరా లను అరికట్టడానికి రాత్రి సమ యాలలో గస్తీ పెట్రోలింగ్ నిర్వ హిస్తూ వాటిని అరికట్టడం జ రుగుతుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరగకుండా ఆపరేషన్ ఛబుత్ర ను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వే సవికాలం మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేకంగా డ్రైవ ర్లు ఏర్పాటు చేసి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కౌన్సి లింగ్ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అ దేవిధంగా జరిగిన నేరాలను ప సిగడుతూ సరైన సమయంలో పరిశోధన చేస్తూ దొంగతనం ప ట్టుకోవడంలో నేరాలనునియంత్రించడంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థ సరైన విధుల ను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, అదనపు ఎస్పీ బి సురేందర్ రా వు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పో తారం శ్రీనివాస్, జిల్లాలోని సిఐ లు, ఎస్సైలు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



## తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలపై కఠిన చర్యలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే19 ,( ప్రజాజ్యోతి ).** తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ప్రభుత్వ పథకాల ద్వారా అక్రమంగా లబ్ధి పొందే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. సోమవారం రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కొన్ని చోట్ల పథకాల లబ్ధి కోసం కొందరు వాస్తవాలకు విరుద్ధంగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ దుశ్చర్యలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇలాంటి తప్పుడు ధ్రువీకరణ పత్రాల నిర్ధారణ కోసం గ్రామ, వార్డు స్థాయిలలో సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్టు కలెక్టర్ తెలిపారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులు, వాటిని వినియోగించి లబ్ధి పొందినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

**ఖానాపూర్ మే 19( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ట పన కార్యక్రమానికి ఖానాపూర్ అసెంబ్లీ టిఆర్ఎస్ ఇంచార్జ జాన్సన్ నాయక్ పాల్గొని ఎల్లమ్మ తల్లి దీవెనలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా సబ్సిడీ లోన్లు ఇవ్వాలి

### బీసీఈడి సజీవన్ ను వెంటనే తొలగించాలి

### బి జె పి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మే 19( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అప్లై చేసుకున్న అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చి ఆదుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన జిల్లా కొమరం భీం ఆసిఫాబాద్ అని ఈ జిల్లాలో ఉన్న అర్హులైన అందరికీ ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ముఖ్యంగా బ్యాంక్ సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా వెంటనే లోన్లు ఇవ్వాలని అన్నారు, గతంలో అవినీతి,అక్రమాలకు పాల్పడి ప్రస్తుతం బీసీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న సజీవన్ గారిని వెంటనే ఆ బాధ్యత నుంచి తొలగించి ఆ స్థానంలో కొత్త అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో అవినీతి అక్రమాలకు సజీవన్ పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని అన్నారు ఇప్పటికైనా జిల్లాలోని అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీ లోన్లు ఇచ్చి ఆదుకోవాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు, ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు కూడా ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ పార్టీకి చెందినవారికి ఇండ్లు ఇచ్చారని దీనివల్ల నిజమైన లబ్ధిదారులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు ఇప్పటికైనా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మేము ఇప్పించామని జిల్లాలో పలుచోట్ల సుమారుగా ఒక్కొక్కరి నుండి 50వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని జిల్లాలో కొంతమంది అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకొని అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అరిగెల మధుకర్ గౌడ్,సోనాపూర్ పటేల్ కుమురం దొందే రావు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న అధికార పార్టీ

### అక్రమ కేసులకు భయపడేది లేదు ..

### బీఆర్ఎస్ ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్



**ఖానాపూర్ మే 19 (ప్రజా జ్యోతి)** గత అసెంబ్లీ ఎన్నికల్లో గొడవలు సృష్టించి సోమవారం తమపై కేసు నమోదు చేయడం అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలేనని దీనికి భయపడేది లేదని ఖానాపూర్ బి ఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు అకారణంగా అధికార పార్టీ నాయకులు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించారని అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2023 నవంబర్ లో ఉట్నూర్ నుంచి ఖానాపూర్ కు వస్తున్న తనని ఉట్నూర్ మండలం కొత్తగూడ చెక్ పోస్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగించే ప్రయత్నం చేసి హంగామా చేసి ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా కలియ తిరుగుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ప్రజా ఆదరణను చూసి ఊర్వలేక ఇప్పుడు కేసు నమోదు చేయించి సోమవారం ఉట్నూర్ పోలీసులు నోటీసులు అందజేశారు..ఆరోజు వారే అడ్డగించి నానా హంగామా చేయగావాళ్లే నమోదు చేయడం కక్ష్య సాధింపు చర్య అని ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి కేసులు ఎన్ని పెట్టుకున్న నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఇప్పుడు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లో ఉంటానని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని జాన్సన్ నాయక్ అన్నారు

# కాంగ్రెస్ పార్టీ సమావేశం రసాభసాగా మారిపోయింది

### చూస్తూ ఉండిపోయిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**ప్రజాజ్యోతి మే 19(చెన్నూర్)** కాంగ్రెస్ నాయకుల మధ్య నెలకొన్న విబేధాలు ఏకంగా బహిరంగ సమావేశాల్లోనే బయటపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రసంగాల ద్వారా కార్యకర్తల్లో భరోసా నింపాల్సిన నాయకులే సవాళ్లు విసురుకునే స్థాయికి చేరుకోవడం సంచలనంగా మారింది. ఎమ్మెల్యే ఎదుటే కాంగ్రెస్ నేతల వాగ్వాదం చెన్నూరు నియోజకవర్గంలో దుమారం లేపింది. సోమవారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి పిన్నింటి రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన చెన్నూరు, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవుల నామిషనేషన్ల ప్రక్రియ చెన్నూరు కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదానికి దారి తీసింది. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వారిని గుర్తించడం లేదని, ప్రభుత్వ అధికారులకు తమ పనులు చేయద్దని ఆదేశాలు జారీ చేస్తే ఎమ్మెల్యే గొలుపు కోసం తాము చేసిన కృషికి ఫలితం ఏముంటుందని రాజిరెడ్డి వాపోగా, పిన్నింటి రఘునాథ్ రెడ్డి రాజిరెడ్డిని సముదాయించే ప్రయత్నం చేసే క్రమంలో మాజీ కౌన్సిలర్ పోగుల సతీష్ అభ్యంతరం చెప్తూ ఎమ్మెల్యే తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మధ్యలో కలుగజేసుకోవడంతో కోపోద్రిక్తుడైన రఘునాథ్ రెడ్డి పోగుల సతీష్ పై చేయి చేసుకున్నాడు. దీనితో మూల రాజిరెడ్డి, రఘునాథ్ రెడ్డి ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. వారి వాగ్వాదాన్ని ఎమ్మెల్యే వివేక్ చూసి చూడనట్లు వ్యవహరించగా, అక్కడే ఉన్న పోలీసులు ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఈ ఘటనతో కాంగ్రెస్ నేతల మధ్య విబేధాలు మరోమారు వెలుగు చూడడంతో స్థానికంగా చర్చనీయాంశం అవుతుంది.